శ్రీ లక్ష్మీ నృసింహ కవచమ్

(భావార్థముతో)

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ ప్రహ్లాదేన కృతం

శ్రీ లక్ష్మీ నృసింహ కవచమ్

01. నృసింహ కవచం వక్ష్యే ప్రహ్లాదేనోదితం పురా।
సర్వరక్షాకరం పుణ్యం సర్వోపద్రవ నాశనమ్॥

పూర్వము ప్రహ్లాదునిచే స్తుతించబడి అతి పవిత్రమైన, అన్ని ఆటంకాలను తొలగించే, సమస్త రక్షణను ప్రసాదించే శ్రీ నృసింహ కవచాన్ని స్మరిస్తున్నాను.

02. సర్వ సంపత్కరం చైవ స్వర్గమోక్ష ప్రదాయకమ్।
ధ్యాత్వా నృసింహం దేవేశం హేమ సింహాసనస్థితమ్॥

ఇహలోకంలో అన్ని ఐశ్వర్యాలను ప్రసాదించి, పరంలో స్వర్గలోక ప్రాప్తిని ప్రసాదించే సమస్త విశ్వానికి నాధుడైన, స్వర్ణసింహాసనమును అధిరోహించిన శ్రీ నృసింహ కవచాన్ని స్మరిస్తున్నాను.

03. వివృతాస్యం త్రినయనం శరదిందు సమప్రభమ్।
లక్ష్మ్యాలింగిత వామాంగం విభూతి భిరుపాసితమ్॥

నోరు పూర్తిగా తెరువబడి, త్రినేత్రుడై, శరదృతువులోని చంద్రునివలె ప్రకాశవంతుడై, వామ హస్తంతో లక్ష్మీ దేవిని ఆలింగనం చేసుకుని, ప్రాపంచిక, ఆధ్యాత్మిక సంపదలకు నిలయ రూపమైన శ్రీ నృసింహ కవచాన్ని స్మరిస్తున్నాను.

04. చతుర్భుజం కోమళాంగం స్వర్ణకుండలశోభితమ్।
ఔర్వోజ శోభితోరస్కం రత్న కేయూరముద్రితమ్॥

చతుర్భుజుడై, మృదువైన అంగములు కలవాడై, స్వర్ణ కర్ణాభరణాలను ధరించి వజ్రములతో కూర్చబడిన హస్తాభరణములు ధరించిన స్వామి యొక్క నృసింహ కవచాన్ని స్మరిస్తున్నాను.

05. తప్తకాంచనసంకాశం పీతనిర్మలవాససమ్।
ఇంద్రాదిసురమౌలిస్థ స్ఫురన్మాణిక్యదీప్తిభిః॥

కరిగించిన బంగారముతో చేసినట్లున్న మచ్చలేని పీతాంబరములను ధరించి, నిజమైన అస్తిత్వము కలవాడై, ఈ ప్రాపంచిక గోళానికి ఆవల ఉండి, ఇంద్రాదులచే స్తుతించబడుతున్న స్వామి యొక్క నృసింహ కవచాన్ని స్మరిస్తున్నాను.

06. విరాజిత పదద్వంద్వం శంఖచంక్రాది హేతిభిః।
గరుత్మతా చ వినయాత్ స్తూయమానం ముదాన్వితమ్॥

ఆకర్షణీయమైన పాద పద్మములు కలవాడై, హస్తములలో శంఖము, చక్రము, మొదలైన వివిధ ఆయుధములు ధరించి,అత్యంత భక్తితో గరుత్మంతుడు ప్రార్థించే స్వామి యొక్క నృసింహ కవచాన్ని స్మరిస్తున్నాను.

07. స్వహృత్కమల సంవాసం కృత్వా తు కవచం పఠేత్।
నృసింహో మే శిరః పాతు లోక రక్షాత్మ సంభవః॥

మన హృదయ పీఠంపై ఆసీనుడైన శ్రీ నృసింహ దేవుని, “అన్ని గ్రహములను రక్షించే నారసింహుడు నా శిరస్సును రక్షించుగాక” అని ప్రార్థించాలి.

08. సర్వగోఽపి స్తంభవాసః ఫాలం మే రక్షతు ధ్వనిమ్।
నృసింహో మే దృశౌ పాతు సోమసూర్యాగ్ని లోచనః॥

ఈ విశ్వమంతా వ్యాపించిన నృసింహుడు పూర్వం ఒక స్తంభంలో దాక్కున్నాడు. అటువంటి దేవుడు నా వాక్కును, నేను చేసే కార్యములయొక్క

ఫలితములను నిర్దేశించుగాక. సూర్యచంద్రులు నేత్రములుగా కలిగిన స్వామి నా నేత్రములను రక్షించుగాక.

09. స్మృతిం మే పాతు నృహరిః మునివర్య స్తుతి ప్రియః।
నాసాం మే సింహనాసస్తు ముఖం లక్ష్మీ ముఖప్రియః॥

మునుల స్తుతులచే సంతుష్టుడైన నృసింహుడు నా జ్ఞాపక శక్తిని రక్షించుగాక. సింహనాసికను కలిగినవాడు నా నాసికను, అదృష్ట దేవత ముఖంగా కలిగినవాడు నా నోటిని రక్షించుగాక.

10. సర్వవిద్యాధిపః పాతు నృసింహో రసనాం మమ।
వక్త్రం పాత్వింందు వదనః సదా ప్రహ్లాద వందితః॥

అన్ని శాస్త్రములు తన స్వరూపుడైన నృసింహుడు నా రుచి యొక్క భావాన్ని, పూర్ణ చంద్రునివలె సుందరమైన ముఖము కలిగి, ప్రహ్లాదునిచే స్తుతించ బడిన స్వామి నా ముఖమును రక్షించుగాక.

11. నృసింహః పాతు మే కంఠం స్కంధౌ భూభరణాంతకృత్।
దివ్యాస్త్రశోభితభుజః నృసింహః పాతు మే భుజౌ॥

నృసింహుడు నా గళమును రక్షించుగాక. సమస్త భూమండలాన్ని భరించి అనేక ఆయుధములను హస్తములందు ధరించి, అద్భుతమైన మహిమలను వ్యక్త పరిచే స్వామి నా భుజములను రక్షించుగాక.

12. కరౌ మే దేవవరదో నృసింహః పాతు సర్వతః।
హృదయం యోగిసాధ్యశ్చ నివాసం పాతు మే హరిః॥

దేవతలకు ఆశీస్సులు అందించే నారసింహుడు నా హస్తములను, నన్ను అన్ని వైపుల నుండి రక్షించుగాక. యోగిపుంగవులు దర్శించగలిగిన స్వామి నా హృదయమును, శ్రీహరి నా నివాసమును రక్షించుగాక.

13. మధ్యం పాతు హిరణ్యాక్ష వక్షః కుక్షివిదారణః।
నాభిం మే పాతు నృహరిః స్వనాభిః బ్రహ్మ సంస్తు తః॥

హిరణ్యాక్షుని హృదయ, ఉదర భాగములను చీల్చిన నారసింహుడు నా వక్ష భాగమును రక్షించుగాక. నాభి భాగమునుండి ఉద్భవించిన బ్రహ్మ కలిగిన నరహరి నా నాభి భాగమును రక్షించుగాక.

14. బ్రహ్మాండకోటయః కట్యాం యస్యాసౌ పాతు మే కటిమ్।
గుహ్యం మే పాతు గుహ్యానాం మంత్రాణాం
గుహ్యరూపధృక్॥

మంత్ర తంత్ర స్వరూపుడై సూక్ష్మ దృష్టికి కనిపించని వాడు ఎవరో, ఎవని తొడలపై ఈ సమస్త విశ్వం స్థిరమై ఉంటుందో ఆ స్వామి నా కటి భాగమును, నా గుహ్య భాగములను రక్షించుగాక.

15. ఊరూ మనోభవః పాతు జానునీ నరరూపధృ(క్)త్।
జంఘే పాతు ధరాభారహర్తా యోఽసౌ నృకేసరీ॥

సహజ ప్రేమ స్వరూపుడైన స్వామి నా ఊరువులను, మానవ శరీరము కలిగిన వాడు నా జానువులను, నరమృగ స్వరూపుడై, భూభారమును తగ్గించే స్వామి నా కాళ్ళను రక్షించుగాక.

16. సురరాజ్యప్రదః పాతు పాదౌ మే నృహరీశ్వరః।
సహస్రశీర్షాపురుషః పాతు మే సర్వశస్తనుమ్॥

స్వర్గప్రాప్తిని ప్రసాదించే స్వామి నా పాదములను, నరమృగ శరీరంతో అనేక శిరస్సులతో జగన్నాథుడైన నృసింహుడు నా శరీరమును అన్ని విధములుగా అన్ని వైపులనుండి రక్షించుగాక.

17. మహోగ్రః పూర్వతః పాతు మహావీరాగ్రజోఽగ్ని తః।
మహావిష్ణు ర్దక్షిణే తు మహాజ్వాలస్తు నైరృతౌ॥

మహోగ్ర స్వరూపుడైన నృసింహుడు తూర్పు దిక్కు నుండి, దేవాధి దేవుడు, ఆగ్నేయము నుండి, విష్ణు భగవానుడు దక్షిణ దిక్కు నుండి, మెరుపులా ప్రకాశించే స్వామి నైఋతి దిక్కు నుండి నన్ను రక్షించుగాక.

18. పశ్చిమే పాతు సర్వేశో దిశి మే సర్వతోముఖః।
నృసింహః పాతు వాయవ్యాం సౌమ్యాం
భూషణవిగ్రహః॥

సకల స్వరూపుడై అన్ని దిక్కులను దర్శించగలిగిన దేవుడు పశ్చిమ దిక్కు నుండి, నృసింహుడు వాయవ్య దిక్కునుండి, దివ్య జ్యోతి స్వరూపుడు ఉత్తర దిక్కు నుండి నన్ను రక్షించుగాక.

19. ఈశాన్యాం పాతు భద్రో మే సర్వమంగళదాయకః।
సంసారభయతః పాతు మృత్యోర్మృత్యుర్నృ కేసరీ॥

అత్యంత పవిత్రుడై పవిత్రతను ప్రసాదించే స్వామి సూర్యునకు నెలవైన ఈశాన్య దిక్కునుండి, మృత్యు స్వరూపుడైన నృసింహుడు నన్ను ఈ జనన మరణ చక్రమునుండి తప్పించుగాక.

20. ఇదం నృసింహ కవచం ప్రహ్లాద ముఖమండితమ్।
భక్తిమాఽ(న్) యః పఠేన్నిత్యం సర్వపాపైః ప్రముచ్యతే॥

ప్రహ్లాదునిచే స్తుతించబడిన ఈ నృసింహ కవచమును పఠించినవారు అన్ని పాపములనుండి విముక్తులవుతారు.

21. పుత్రవాన్ ధనవాన్ లోకే దీర్ఘాయురుపజాయతే।
యం యం కామయతే కామం తం తం
ప్రాప్నో త్య సంశయమ్॥

ఐశ్వర్యము, సంతానం, సౌభాగ్యం, దీర్ఘాయుషు మొదలైన అన్ని కోరికలను నిస్సందేహంగా తీర్చే శక్తి ఈ స్తోత్రానికి ఉంది.

22. సర్వత్ర జయమాప్నోతి సర్వత్ర విజయీ భవేత్।
భూమ్యంతరిక్ష దివ్యానాం గ్రహాణాం వినివారణమ్॥

జయాన్ని కాంక్షించే వారు విజేతలవుతారు. భూ, గ్రహ, స్వర్గలోక ప్రభావములనుండి బయట పడతారు.

23. వృశ్చికోరగసంభూత విషాపహరణం పరమ్।
బ్రహ్మరాక్షస యక్షాణాం దూరోత్సారణ కారణమ్॥

విషపూరిత సర్పాలు, తేళ్ళు, బ్రహ్మ రాక్షసులు, యక్షుల బారినుండి రక్షించబడతారు.

24. భూర్జే వా తాళపాత్రే వా కవచం లిఖితం శుభమ్।
కరమూలే ధృతం యేన సిధ్యేయుః కర్మసిద్ధయః॥

తన చేతులపైన లిఖించినా, తాళపత్రాలపైన ఈ స్తోత్రాన్ని లిఖించి దానిని చేతికి ధరించినా వారికి కార్య సిద్ధి నిశ్చయంగా కలుగుతుంది.

25. దేవాసురమనుష్యేషు స్వం స్వమేవ జయం లభేత్।
ఏకసంధ్యం త్రిసంధ్యం వా యః పఠేన్నియతో నరః॥

ప్రతి రోజు ఒక సారి గాని, మూడు సార్లు గాని ఈ స్తోత్రాన్ని మనః పూర్తిగా పఠించే వారు మనుషులతోను, దేవతలతోను, రాక్షసులతోను కూడా విజయులవుతారు.

26. సర్వమంగళ మాంగళ్యం భుక్తిం ముక్తించ విందతి।
ద్వాత్రింశతి సహస్రాణి పఠేత్ శుద్ధాత్మనాం నృణామ్॥

పవిత్రమయిన మనసుతో 32,000 సార్లు ఈ స్తోత్రాన్ని పఠించిన వారు అతి పవిత్రతను పొంది ప్రాపంచిక సుఖ భోగాలను పొందటమే కాక తదనంతరం ముక్తిని నిశ్చయంగా పొందుతారు.

27. కవచస్యాస్య మంత్రస్య మంత్రసిద్ధిః ప్రజాయతే।
అనేన మంత్రరాజేన కృత్వా భస్మాభి మంత్రణమ్॥

ఈ కవచ మంత్రము, అన్ని మంత్రములకు రాజు. ఇతర మంత్రాలను స్మరించి భష్మాభిషేకాన్ని పొందిన వానితో అనగా శివునితో సమాను డౌతాడు.

28. తిలకం విన్యసేద్యస్తు తస్య గ్రహాభయం హరేత్।
త్రివారం జపమానస్తు దత్తం వార్యభి మంత్ర్య చ ॥

నుదుట తిలకాన్ని ధరించి, నీటితో ఆచమనం చేసి ఈ కవచ మంత్రాన్ని మూడు సార్లు పఠిస్తే వారు గ్రహ సంబంధమైన అన్ని పీడల నుండి విముక్తు లవుతారు.

29. ప్రాశయేత్ యో నరో మంత్రం నృసింహధ్యానమాచరన్।
తస్య రోగాః ప్రణశ్యంతి యే చ స్యుః కుక్షిసంభవాః॥

నృసింహదేవునిపై మనసు నిల్పి ఈ కవచ మంత్రాన్ని పఠించినవారు అన్ని రోగ బాధలనుండి విముక్తులవుతారు.

30. కిమత్ర బహునోక్తేన నృసింహసదృశో భవేత్॥
మనసా చింతి తం యత్తు స తచ్చాప్నో త్య సంశయమ్॥

మనసులో నారసింహ స్వామిని (దర్శిస్తూ)స్మరిస్తూ ఈ స్తోత్రాన్ని పఠించినవారు నిస్సందేహంగా నారసింహ స్వరూపాన్ని పొందుతారు.

31. గర్జంతం గర్జయంతం నిజభుజపటలం
స్ఫోటయంతం హరంతమ్।
రూప్యంతం తాపయంతం దివి భువి దితిజం
క్షేపయంతం క్షిపంతమ్।

భయంకరముగా గర్జించి మనలను గర్జింపజేసే నృసింహుడు తన అనేక హస్తాలతో రాక్షసులను చీల్చి చెండాడి దితి పుత్రులను, ఈ భూమి పైనా, పైలోకాలలోను లేకుండా చేసి చెల్లాచెదరు చేస్తాడు.

32. క్రందంతం ఘోషయంతం దిశి దిశి సత తం
సంహరంతం భరంతమ్।
వీక్షంతం ఘూర్ణయంతం (శరనికరశతై)కరనికలశతై
ర్దివ్యసింహం నమామి॥.

దుష్ట శక్తులపై అమిత కోపంతో విరుచుకుపడే నారసింహుడు ఈ విశ్వంలోని సద్గుణ సంపన్నులందరిని తన అనేక చేతులతో కాపాడుతాడు. అటువంటి నారసింహునికి మనస్ఫూర్తిగా ప్రణ మిల్లుతున్నాను.

// ఇతి శ్రీ బ్రహ్మాండపురాణే ప్రహ్లాదోక్తం శ్రీ నృసింహ కవచమ్ సంపూర్ణమ్ //

– – – = – – –

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.–944 044 9650, 994 994 1430)